## ఆశయం గణం.. అమలు శూన్యం..

### అలంకారప్రాయంగా ఎస్‌డబ్ల్యుపిసి భవనాలు



**చిట్వేలి, డిసెంబరు 29 ప్రభాతవార్త**

స్వచ్ఛత సంకల్పంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాదిహామి నిధులతో ప్రతి గ్రామంలోనూ 5 లక్షల నుంచి 8 లక్షల లోపు ఖర్చు చేసి కోట్లాది రూపాయలను వెచ్చించి భవనాలు నిర్మించి చెత్త నుంచి సంపదను (కంపోస్ట్ ఎరువును) రూపొందించాలన్న ఘనమైన ఆశయంతో ప్రణాళిక రూపొందించినను... అమలులో మాత్రం ఫలితం శూన్యమని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు. చిట్వేలి మండలవ్యాప్తంగా 21 పంచాయతీల్లో ఈ చెత్త సేకరణ సంపద తయారీ కేంద్రాలు అంకార ప్రాయంగానే ఉన్నాయి తప్ప ఎలాంటి సంపదను తయారు చేయలేదన్నది వాస్తవం. అన్ని పంచాయతీల్లో ఈ భవనాలకు విద్యుత్తు సౌకర్యం చెత్తను పొడిచేసి ఎరువుగా తయారు చేసే యంత్రాలను ఇచ్చినప్పటికీ వాటిని ఏ ఒక్కరూ ఉపయోగించకపోవడం, కాళీ ఉన్నచోట ఆ చెత్తను పారవేయడం పంచాయతీల్లో అలవాటుగా మారింది. ఇకనైనా సేకరించిన చెత్తను ఉపయోగించి సంపదను తయారు చేయడం ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేయడంలో అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 30 డిసెంబర్ 2023


## సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి : కలెక్టర్

**కడప డిసెంబర్ 29, ప్రభాతవార్త**

జిల్లాలో వివిధ రాజకీయపార్టీల నాయకుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి పెండింగ్ దరఖాస్తుల స్థితి, ముసాయిదా జాబితా, ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీ ప్రతినిధుల ఫిర్యాదుల పెండెన్సీ, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ.. అంశాలపై రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ %ేం% రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, ఇంచార్జి డిఆర్ఓ రాంమోహన్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు. విసి ముగిసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి వచ్చిన ఫామ్స్ 6,7,8 ల అభ్యర్థులును పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులు సంసిద్ధం తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపుల సమస్య ఎక్కడ ఉండకూడదన్నారు. భవి ష్యత్తు లో ఎప్పుడూ జింక్ క్యారెక్టర్ లేకుండా చూడాలన్నారు. జిల్లాలోని ఎన్నికల విభాగం అధికా రులు రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.

# సైకో ప్రభుత్వం పోవాలి... ప్రజా ప్రభుత్వం రావాలి

### జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభంలో యల్లటూరు శ్రీనివాసరాజు, మల్లినీడి తిరుమలరావు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరాజు



జనసేన పార్టీలో చేరిన నాయకులతో శ్రీనివాసరాజు

**నందలూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త**

సైకో ప్రభుత్వం పోవాలి ప్రజా ప్రభుత్వం రావాలని జనసేన నేతలు యల్లటూరు శ్రీనివాసరాజు, మల్లినీడి తిరుమలరావు(మాచీ)లు అన్నారు. శు క్ర వారం నందలూరు మండలంలో జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్య క్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ముందుగా నాగిరెడ్డిపల్లె మారమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నాగిరెడ్డిపల్లె వీధులగుండా ర్యాలీగా బయలుదేరి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ సందర్భంగా స్థానిక మహిళలు నాయకులకు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం తుగ్లక్ పాలనను తలపిస్తుందని వారు ఎద్దేవా చేశారు. సైకో ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతి ఒక్కరిలో మార్పు వచ్చిందని వచ్చే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని మంచి రోజులు రాబోతున్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి జనసేనపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌తో పాటు రాజంపేట నియోజకవర్గ నేత యల్లటూరు శ్రీనివాసరాజు జనసేన తరపున వచ్చే ఎన్నికల్లో విజయదుందుభి మోగించడం ఖాయమన్నారు. అనంతరం దాదాపు 200 కుటుంబాలు జనసేనపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కుప్పాలజ్యోతి, కత్తి నరసింహులు, శరత్‌బాబు, మాజీ ఎంపి టిసి చల్లా నాగేంద్ర, ఆకుల చలపతి, గురివిగారి వాసు, భారతాల ప్రశాంత్, తిప్పాయపల్లె ప్రశాంత్, కట్ట మల్లికార్జున, టిడిపి నాయకులు చామంతి పెంచ లయ్య, తోట శివశంకర్, కానకుర్తి వెంకటయ్య, రమణయ్య, కుర్ర మణి, రమ ణయ్య, ఎన్ఆంఐ రమణ, భాస్కర్, పత్తి నారాయణ, కట్టారు బాబు, చిట్టి భాస క్ర, రాజాచారి, నందలూరు జనసేన యువత షేక్ బాషా, షాకీర్, ఈశ్వర్, లక్ష్మీనారాయణ, సుబ్బు, దినేష్, కిట్టయ్య, విష్ణు, హరి, మండలంలోని జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. జనసేనపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నందలూరు ప్రజలకు, అధికారులకు జనసేనపార్టీ రాజంపేట నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు **ప్రత్యేక కృతజ్ఞతలు** తెలియజేశారు. మీ అందరి ఆదరాభిమానం ఎల్లవేళలా తనపై ఉంచాలని కోరుకుంటున్నానన్నారు.



జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆపార్టీ నేతలు

# విద్యతోనే సమాజాభివృద్ధి

### జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

**కడప డిసెంబర్ 29, ప్రభాతవార్త**



విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని.. గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదని "జగనన్న విద్యా దీవెన'' పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ కేంద్రం బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా.. 2022- 23 విద్యా సంవత్సరానికి సంబంధించి.. 4వ విడత "జగనన్న విద్యా దీవెన'' లబ్ది మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి.. అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించేందుకు కడప కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఎపి హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బి. విజయలక్ష్మి, కేంద్ర మిషన్ శక్తి కమిషన్ సభ్యురాలు మూలే సరస్వతిలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం... 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 38,531 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన'' లబ్ది మొత్తం రూ. 29,33,98,016ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు.. జిల్లా కలెక్టర్ గౌరవ అతిథులతో కలిసి అందజేశారు. అనంతరం.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం.. ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు... లబ్ది పొందిన విద్యార్దులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. "జగనన్న విద్యా దీవెన'' అనే పథకం.. రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని.. చదువుపై ఏకాగ్రతతో.. భవిష్యత్ లక్ష్యం పైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబందిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అని.. "జగనన్న విద్యా దీవెన'' లబ్ది పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదురయితే... సంబందిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి తెలియజేయవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, ఎస్సి, మైనారిటీ కార్పొరేషన్ల ఈడీలు డా. వెంకట సుబ్బయ్య, డా.వి. బ్రహ్మయ్యలు, మనోజ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రసాబాసాగా మున్సిపల్ సమావేశం

### ఎదురు తిరిగిన కౌన్సిలర్లు ....ఖంగుతిన్న కమిషనర్...





**రాజంపేట,డిసెంబర్ 29,ప్రభాతవార్త:**

- **కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం**
- **జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే**
- **సద్దుమనిగిన వివాదం**

రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మున్సిపల్ కమిషనర్ మధ్య రసబసాగా సాగింది.కౌన్సిలర్లు తిరుగుబాటుతో కమిషనర్ ఖంగుతినే పరిస్థితి ఏర్పడింది. ఈ సమావేశం మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కౌన్సిలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేయాలని ఆదేశించారు.మున్సిపల్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో ఒక్కసారిగా మున్సిపల్ కైన్సిలర్‌లు అందరూ కమిషనర్ పైకి వాగ్వాదాన్ని దిగారు.మున్సిపల్ పరధిలో జరిగే అభివృద్ధి పనులను కూన్సిలర్‌లకు తెలియకుండానే చేస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ సమావేశాలు తప్ప మిగితా సమయాలలో కౌన్సిలర్‌లు ఆవేదన చెందారు.ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ అశోక్ మాట్లాడుతూ మున్సిపల్ పరధిలో జరిగే మున్సిపల్ పనులు,సమస్యల పట్ల కమిషనర్ స్పందించడం లేదని ఆరోపించారు. దీంతో వైసీపీ కి చెందిన కూన్సిలర్ పసుపులేటి సుధాకర్ సమావేశంలో అజెండాకు సంబంధించిన విషయాలు చర్చించాలని అసవసరమైన వివాద వ్యాఖ్యాలు చేసి సమయాన్ని వృధా చేయవద్దని ఫ్లోరలీడర్ పై వివాదానికి దిగాడు దీంతో వైసీపీ,టీడీపీ కౌన్సిలర్ మధ్య కొద్దిసేపటి పాటు వివాదం తలెత్తింది.వెంటనే స్థానికి ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దు మనిగేటట్లు చేశారు. కొంతమంది కౌన్సిలర్లు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు సమ్మె చేస్తున్నారని దీంతో వీధుల పై రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు,మురుగునీరు దర్శనమిస్తున్నాయని ఆరోపించారు.దీంతో ఎమ్మెల్యే స్పందించి కార్మికులు సమ్మె విరమించే వరకు ప్రైవేట్ వ్యక్తులచే పారిశుద్ధం పనులు చేయించి చెత్తకుప్పలు ఎత్తి వేయించాలని పారిశుద్ధం పనులు ప్రతిరోజూ చెయ్యిఇ మున్సిపాలిటీ పట్టణాన్ని దుర్వాసన లోను కాకుండా పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశించారు.దీంతో ఆయన స్పందించి తక్షణమే వీధుల్లో చెత్తను ఎత్తివేసి పారిశుధ్య పనులు చెయ్యిఇ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు సహకరిస్తానని అదేవిధంగా పట్టణంలో చేపట్టే ప్రతి పనిని సంబంధిత కౌన్సిలర్లకు తెలియజేస్తానని ఇప్పటివరకు జరిగిన వాటిని మనసులో పెట్టుకోకుండా కౌన్సిలర్లు వదిలేయాలని ఇకపై జరిగే ప్రతి సమస్యను తన దృష్టికి తెస్తే మీకు తెలిసేటట్లు సమస్యను పరిష్కరిస్తానని కమిషనర్ తెలిపారు.

# రోడ్డు భద్రతా చర్యలు పటిష్టపరిచేందుకు చర్యలు

### జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జెసి జి. గణేష్‌కుమార్



**కడప డిసెంబర్ 29, ప్రభాతవార్త**

రోడ్డు భద్రత చర్యలను పటిష్టం చేసేందుకు అధికారులు కొంచం కఠినంగా వ్యవహరించాలని జిల్లా జేసీ జి.గణేష్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో లో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, అలాగే.. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవణ శాఖ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా.. నగరంలోని ప్రధాన రోడ్లపై యువత బైకు రైడింగ్ విన్యాసాలను చేసే అవకాశం ఉన్నందున.. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలింగ్ ఇవ్వడం, ప్రత్యేక నిఘా ఉంచడం వంటి చర్యలను కఠినతరం చేయాలన్నారు. ప్రజల ప్రాణ భద్రతే ధ్యేయంగా.. చర్యలు చేపట్టాలన్నారు. యువతకు వాహనాలను కొనిచ్చే తల్లిదండ్రులు కూడా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేయాలని సూచించారు. పరిమిత వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ.. రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సమన్వయ కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్ అండ్ బి డి.ఇ. మాధవి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)-ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, పీఆర్, విద్యుత్ శాఖల ఎస్.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటిలో త్వరితగతిన పనులు చేపట్టండి

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

**రాజంపేట అర్బన్, డిసెంబరు 29 ప్రభాతవార్త**

రాజంపేట మున్సిపాలిటిలో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే టెండర్లు పూర్తయి నిధులు మంజూరైన పనులను గుర్తించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మున్సిపాలిటి అభివృద్ధి పనులు కాని, ఎలాంటి కొత్త పనులు లేదా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయితే సంబంధిత కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ జనార్ధనరెడ్డిని ఆదేశించారు. కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ మున్సిపాలిటికి సంబంధించిన సమాచారం ఇవ్వడంలేదని సమావేశంలో ప్రస్తావించడంతో ఎమ్మెల్యే పై విధంగా చెప్పారు. సచివాలయం ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి 2023-24 సవరించిన బడ్జెట్ అంచనాలను ఆమోదించారు. 2024-25 బడ్జెట్ అంచనాలకు కూడా సమావేశం ఆమోదించింది. 2023-24 బడ్జెట్ అంచనాలు 4.07 కోట్లుగా అంచనాల్లో పేర్కొనగా సవరించిన అంచనాల్లో 3.99 కోట్లుగా ఆస్తి పన్ను, ఖాళీస్థలం పన్ను, నీటి పన్ను, డ్రైనేజి పన్ను, పారిశుధ్య పన్ను, ఇతర రూపంలో ఈ ఆదాయాన్ని పేర్కొన్నారు. అలాగే ఒప్పంద కార్మికుల జీతబత్యాలు, ఇంజనీరింగ్ విభాగంలో ఒప్పంద జీతబత్యాలు, అదనపు జీతబత్యాలు, ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించిన ఉద్యోగుల జీతబత్యాలు కలిపి 2023-24లో 4.71 కోట్లు కాగా సవరించిన అంచనాలు 4.32 కోట్లుగా ఖర్చును పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి ఫ్లోర్ లీడర్ తుపాకుల ఓబులేశు మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడంలేదని, సభ్యులందరూ ఈ విషయంలో మదన పడుతున్నారని ప్రస్తావించడంతో అధికారపార్టీ కౌన్సిల్ సభ్యులు మండి పడ్డారు. తమ తరపున మాట్లాడేందుకు నువ్వు ఎవరు అంటూ మండిపడ్డారు. మన్నారు

# సహజ వనరుల నిధి కడప

### ఆత్మీయ సమావేశంలో విశ్రాంతి ఐఏఎస్ అధికారి అమితభ భట్టాచార్య

**కడప డిసెంబర్ 29, ప్రభాతవార్త**



అపారమైన సహజ వనరులతో పాటు విశాల హృదయులకు రాజకీయ, సాహిత్య, శాస్త్ర సాంకేతిక కళలకు నిలయం కడప జిల్లా అని విశ్రాంత ఐఏఎస్ అధికారి అమితభ భట్టాచార్య కొని యాడారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో.. ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో.. తాను విధులు నిర్వర్తించిన కడప జిల్లాలో 40 ఏళ్ళ క్రితం నాటి అనుభవాలను జిల్లా అధికారులతో ఆయన పంచుకున్నారు. ఈ సందర్భంగా భట్టాచార్య మాట్లాడుతూ.. 1983-85 మధ్య కాలంలో కడప జిల్లా కలెక్టర్‌గా పని చేశానన్నారు. ఐఏఎస్ అధికారిగా ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించానని, కడప జిల్లాలో తనకు ఉన్న అనుబంధాన్ని జిల్లా అధికారులతో పంచుకున్నారు. నాటి కడప జిల్లా స్థితి, ప్రస్తుతం ఉన్న స్థితిని గమనిస్తే... ఊహించనంత అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. కడప జిల్లాలో అపార మైన ప్రకృతి సిద్ధమైన సహజ వనరులతో పాటు... సంస్థ సాంకేతిక, పారిశ్రామిక రంగంలో ఎన్నో మౌలిక వనరులున్నాయన్నారు. రాష్ట్రంలోనే కడప జిల్లా ప్రత్యేమైన స్థానాన్ని సొంతం చేసుకుం దన్నారు. ఇక్కడి ప్రజలు, మాట తీరు, పలకరింపు, ఆప్యాయతలను తాను ఇంకా మరిచిపోలేదన్నారు. బాషా, సాహిత్య, రాజకీయ రంగాల్లో ఉద్దండులను అందించిన కడప జిల్లా భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధికారులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభర ద్వాజ్, ఇంచార్జి డిఆర్వో రామ్‌మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కౌసర్‌భాను, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డీఆర్డీవీ, డ్వామా, ఐసిడిఎస్ పిడీలు ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

# రూ.49లక్షలు నగదు స్వాధీనం

**దువ్వూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త**

వాహనాలు తనిఖీలో భాగంగా మండల కేంద్రమైన దువ్వూరు పీఎస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ప్రొద్దుటూరు నుంచి హైదరాబాదు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో రూ.49లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్ తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఇటీవల ఆదేశాలు జారీ చేశా రని ఆ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేపట్టామని అందులో భాగంగా మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాసులు పర్య వేక్షణలో తనిఖీలు జరిగాయన్నారు. రికార్డులు, ఆధారాలు లేని రూ.49లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు, పత్రాలు చూపించలేదు. ఆధారాలు లేకుండా పెద్దమొత్తంలో డబ్బులు తీసుకొని వెళ్లకూడదని పేర్కొన్నారు. తదుపరి చర్యల నిమిత్తం పెద్దమనుషుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. గంగిరెడ్డి సుబ్బారెడ్డి హైదరాబాదులోని శ్రీనిధిలో పని చేస్తున్నాడు. అతని స్వగృహం అట్లూరు మండలం కొత్తపల్లె గ్రామమన్నారు. బద్వేలుకు చెందిన పంగా జయరామిరెడ్డి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ వాహనం ప్రొద్దుటూరు నుంచి హైదరాబాదుకు వెళ్తుండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమంగా తరలిస్తున్న నగదును పట్టుకున్నందుకు కృషి చేసిన రూరల్ సీఐని, ఎస్సైని పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందిచారు.



వార్త



## ప్రమాదవశత్తు ట్రాక్టర్ కిందపడి మహిళ మృతి

ఖాజీపేట డిసెంబర్ 29, ప్రభాతవార్త



చెందిన ఘటన ఖాజీపేట మండల కేంద్రంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఖాజీపేట మండలం కొమ్ములూరు గ్రామా నికి చెందిన పోతుల వెంకటసుబ్బమ్మ కూలి నిమి త్తం ఒకచోట పని ముగించు కుని వేరొక చోటికి పనికి వెళ్లేందుకు ట్రాక్టర్ ఇంజన్లో కూర్చుని బయలుదేరగా ట్రాక్టర్ బోల్తా పడగా ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలానికి చేరుకున్న ఖాజీపేట పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. కాగా మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు

## పీడీఎస్‌యూ మాసపత్రిక విడుదల

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 29, ప్రభాతవార్త

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) సంఘాల సంయుక్తంగా తిరుగుబాటు మాస పత్రికను కడప నగరంలో సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌క విచ్చేసిన రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ బండపల్లి ప్రతాప్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో రాఘవరెడ్డి, ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి, ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారి నారాయణలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ బండపల్లి ప్రతాప్‌రెడ్డి, డీఈఓ రాఘవరెడ్డి, కడప మండలం, ఎంఈవో నారాయణలు మాట్లాడుతూ పీడీఎస్‌యూ పీవైఎల్ సంయుక్తంగా 1984 నుంచి ఈ పత్రిక అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఖాళీ సమయాల్లో ఈ పత్రిక చదువుతూ ఉంటామని తిరుగుబాటు పత్రికలో ప్రధానంగా వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్‌లు సామాజిక వేత్తలు, లౌకిక ప్రజాస్వామ్య వాదులు వారి ఆలోచనతో వ్యాసాలు రాయడం జరిగిందని విద్యార్థులకు యువతకు తిరుగుబాటు పత్రిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, పీడీఎస్‌యూ నగర కార్యదర్శి గణేష్, వైఎస్ఆర్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు శంకర్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులురెడ్డి, రమేష్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాబూ ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ



జమ్మలమడుగు, డిసెంబరు 29, ప్రభాతవార్త

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సఉబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జింకల బాషా, ప్రతాప్‌రెడ్డి, చెన్నయ్య, నాగార్జున, పవన్‌కుమార్, అబ్దుల్ కరీం, శ్రీనివాసులు, వినయ్, సన్నీ, కొండయ్య యాదవ్, శేఖర్, వీర జగన్, జాషువా, శ్రీను, రాజు, మోహన్‌రెడ్డి, చెన్నయ్య, చెన్నప్ప, భాగ్యమ్మ, తెదేపా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్‌గా ఓతూరు రసూల్

పులివెందుల, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఓతూరు రసూల్ దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాలకు ఆకర్షితుడై ప్రభుత్వ ఉద్యోగం సైతం వదులుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. దివంగత నేత వైఎస్ఆర్ మరణానంతరం వైఎస్ వివేకానందరెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు ఆయనకు అనుచరుడిగా కాంగ్రెస్‌లో కొనసాగారు. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్‌ను వీడి వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుండి క్రియాశీలకంగా పార్టీలో కృషిచేస్తూ వస్తుండడంతో రసూల్‌ను నూర్‌బాషా సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ ఉండడంతో పార్టీ అధిష్టానం గుర్తించి నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది.

## అవినీతి, అక్రమాలతో రాష్ట్రం అధోగతి

బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో అవినీతి, అక్రమాలతో, దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి అధోగతి పాలు చేసిందని బిజెపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ అవినీతి, దోపిడి పాలనకు శ్రీకారం చుట్టారని, ప్రతి నియోజికవర్గంలో ఎమ్మెల్యేలు దోపిడి చేస్తూ కోట్లాది రూపాయలు అవినీతి సొమ్ముతో దోపిడి పాలన తోనే సరిపెడ్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవాజ్‌యోజన పథకం ద్వారా కేంద్ర ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే ప్రొద్దుటూరులో జగనన్నా కాలనీలో నిర్మించే ఇళ్లకు లక్షా 80వేలు నిధులను కేంద్రమే నిధులు విడుదల చేస్తూ గొప్పలు చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ఉద్యోగుల జీతాలు సైతం ఇవ్వలేని దుస్థితి ఈ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ ఓటమి పాలు కాక తప్పదని అన్నారు. ప్రతి నియోజికవర్గంలో ఎమ్మెల్యే దోపిడి చేస్తూ కోట్లాది రూపాయలు అవినీతి సొమ్ముతో దోపిడి పాలనతోనే సరిపెడ్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర, బీజేపీ నాయకులు సుబ్రమణ్యం, శరత్‌బాబు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీచౌడేశ్వరి దేవి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 29, ప్రభాతవార్త



వి.ఎన్.పల్లె మండలం వెల్దుర్తి గ్రామంలో చౌడేశ్వరి దేవి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో వెల్దుర్తి గ్రామం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీచౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. చౌడేశ్వరి అమ్మవారిని కవమీనంగా అలకరించారు. కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామ శ్రీచౌడేశ్వరిదేవి దేవ స్థానం కమిటీ సభ్యులు వెలిగండ్ల కొంద్రాయుడు, గుజ్జల గంగా ప్రవీణ్, వెలిగండ్ల సీతారామయ్య, వెలిగండ్ల కొండలరావు, గుజ్జల గంగిశెట్టి, పల్లా నరసింహారావు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్యా సుధాకర్, ప్రొద్దుటూరు శ్రీచౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ కల్యాణ మండపం బందారు రఘురామయ్య, శ్రీమత్ అహోబిలం తొగట వీర క్షత్రియ అన్నదాన సత్రం అధ్యక్షులు శేషయ్య, సంగీనాథం ఆంజనేయులు, కొరముట్ల సుబ్బరాయుడు, బాల చౌడన్న, దొండ్ల వెంకట రమణ, గోవిందు, వెంకటరమణ, టేకూరి పుష్పాం గద, పల్లా నాగేష్, గాలిరవి, పట్టుపోగుల సుబ్బారావు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి..



కడప వైద్యవిభాగం, డిసెంబరు 29, ప్రభాతవార్త

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. శుక్రవారం ప్రజా సమస్య లపై పోరాటానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కావునా ప్రజలు తనకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. శుక్రవారం అయినా రాజాఖాన్‌బాగ్, మసీదు వద్ద కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## కొత్త సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోండి



కడప వైద్యవిభాగం, డిసెంబరు 29, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా చేసుకోవాలని ఇందులో భాగంగా యువత తమ మోటారు బైకులతో విన్యాసాలు చేయొద్దని చిన్నచౌకు ఎస్సై తులసీ నాగప్రసాద్ అన్నారు. రాయల్ రసీద్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా ముద్రించిన ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలను ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్, చిన్నచౌకు ఎస్సై తులసీ నాగప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తమ మోటారు బైకులతో అతివేగంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు.

## రాష్ట్ర బడ్జెట్‌ను నాశనం చేసిన సీఎం

– టీడీపీ సీనియర్ నాయకల అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 29, ప్రభాతవార్త: సీఎం జగన్ రాఊష బడ్జెట్‌ను సర్వనాశనం చేశారని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకుడు లక్ష్మీరెడ్డి విమర్శించారు. శుక్రవారం వారు తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి 25వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను ప్రజలు అఖండ మెజార్టీ గెలిపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల వసూళ్లపై దృష్టి సారించండి : ఎస్ఇ



మైదుకూరు డిసెంబరు 29, ప్రభాతవార్త

విద్యుత్ బిల్లుల వసూళ్లపై దృష్టి సారించాలని ఎస్ఇ ఎస్. రమణ అధికారులను ఆదేశించారు. అనంతరము ఆయన ప్రొద్దుటూరు రోడ్డులో ఎ,ఈ రామభధ్రయ్య, ఇన్స్పెక్టర్ ఓబుళరెడ్డి పనులను పరిశీ లించి వినియోగదారులకు విద్యుత్ సమస్య రాకుండా నిరంతరము అందుబాటులో ఉండాలని సూచించారు. శుక్రవారం విద్యుత్ రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెల చివరి రోజుల్లో విద్యుత్ వసూళ్లపై అధిక ప్రాధాన్యత వహించి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని సూచించారు. ఎఇఇ కార్యాలయంలో పరిపాలన విభాగంలో ఫలు ఫైళ్లను పరిశీలించారు. విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో సిబ్బందికి ఎర్త్‌పైపు, సేఫ్టీ బెల్టు, టెస్టర్, స్క్రూడ్రైవర్, కటింగ్ ప్లేయర్, స్పానర్ల టూల్ కిట్టు అంద జేశారు. విధుల్లో అలసత్వం వహించె వారిపై కఠిన శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి, లైన్‌ఇన్స్పెక్టర్ ఒబుళరెడ్డి పాల్గోన్నారు.

## హత్యా కేసులో ముద్దాయిలకు జీవిత ఖైదు

కడప క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:

2014 ఫిబ్రవరి 24న కడప నగరం రాజారెడ్డివీధికి చెందిన దిద్దుకుంట లోకేశవరెడ్డి కడప నగరంలో రాజారెడ్డివీధి నందు తన మోటారు సైకిల్‌లో వెళ్తుండగా లాయం సుధా హరినాథ్, మురహరి విజయ్‌కుమార్, బాతుల సాయి ప్రశాంత్, నరసింహా, లోకోద్ధారకరెడ్డి టాటా సుమోలో వెంబడించి వేటకొడవళ్లతో క్రూరంగా హత్య చేశారు. వారిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. అప్పటి నుంచి వన్‌టౌన్ సీఐ మహబూబ్ బాషా ఛార్జిషీటు దాఖలు చేశారు. ముద్దాయిలకు కోర్టు జీవిత ఖైదును విధించారని సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఒక్కొక్కరికి రూ.3వేలు నగదు జరిమానా విధించడం జరిగిందన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్‌కు రూ. 1.50లక్షలు ఆర్థిక సాయం

మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 29, ప్రభాతవార్త

చాగలమర్రికి చెందిన మల్లిక అనే ముస్లిం మహిళ కొన్ని సంవత్సరాలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న క్రమంలో ఆపరేషన్‌కకై 5లక్షలు అవసరం అని వైద్యులు తెలిపారని తనను సంప్రదించిన వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా 3లక్షల 50వేలు ఎన్ఓసి లేఖతో పాలు లక్ష 50వేలు అర్థికసహాయం అందించి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం స్థానిక సంక్షేమవసతి గృహంలో బాధితురాలు మల్లికకు మున్సిపల్ చైర్మెపర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు చేతులమీదుగా నగదును అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 500కూడ సంపాదించలేని బాధితురాలు మల్లిక ప్రాణప్రాయం నుండి కాపాడాలని నేరుగా సహాయం కోరిన నేపథ్యంలో మానవతా విలువలు కలిగిన తన హృదయం స్పందించిందని తెలిపారు. వైద్యులు సూచించిన మేరకు ఆమెకు ఆపరేషన్ అయ్యే ఖర్చును సీఎం ద్వారా మూడున్నర లక్ష రూపాయలు మంజూరు చేసిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి బాధితులకు ఎంతో మందికి జగన్ సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారికి సహాయపడాలని ప్రతిపక్ష నాయకులు ప్రయత్నించకపోగ సహాయపడుతున్న వైసిపి నాయకులపై పనికిమాలిన విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, రాయపరెడ్డి పాల్గొన్నారు.

## పంట నమోదు చేయించుకోవాలి

ముద్దనూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



రబి 2023-2024సీజన్‌లో సాగుచేసిన అన్ని పంటలను పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి శుక్ర వారం నాడు రైతులకు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆర్బీకే సిబ్బంది ముద్దనూరు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సాగు చేసిన పంటలను 1985 ఎకరాల్లో పంట నమోదు చేశారని, ఇంకా ఆయా గ్రామాల్లోని రైతులు ఆలస్యంగా పంటలు సాగుచేసి ఉంటే పంట నమోదు చేసుకోకపోతే అటువంటి రైతులు సమీప ఆర్బీకే సిబ్బందిని కలిసి పంట నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. పంట నమోదు కాకపోతే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ఏ పథకం వర్తించవు అని తెలిపారు. ప్రతి రైతు పంట నమోదును బాధ్యతగా చేసించుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం పొందుటకు పంట నమోదే ప్రామాణికం అని తెలపిరారు. పంట నమో దు రైతుకు ధీమా లాంటిదని తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించి నప్పుడు పంట నష్ట పరిహారం గాని, పంటల భీమా కాని, సున్నా వడ్డి గాని, వైఎస్సార్ రైతుభరోసా గాని, పంట మద్దతు ధరకు అమ్ముకోవాలన్న తప్పనిసరి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రతి రైతు ఈనెల 31వ తేది లోగా పంట నమోదు చేయించుకోవాలని, అలాగే పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసి పూర్తి చేయించుకోవాలని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 33రకాల పంటలను సిబ్బంది పంటన నమోదు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి రైతు సాగుచేసిన పంటలను, సర్వే నెంబర్ల వారీగా పరిశీలించి పంట నమోదు ప్రక్రియను పూర్తి చేస్తున్నారని తెలిపారు.

## తాగునీటి సమస్యను అధిగమించడం సంతోషకరం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 29, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో కొన్నేళ్లుగా ప్రజలకు త్రాగునీరు సమస్య వేధిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలకమండలి ఆధ్వర్యంలో అమృత్ పథకం ద్వారా 150కోట్లతో త్రాగునీటి సమస్యను అధిగమించామని చెప్పడం సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక జమ్మలమడుగు రోడ్డు అక్షయ హాస్పిటల్ సమీపంలో త్రాగునీటి పైప్‌లైన్ వేయుటకు తవ్విన రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పొద్దుటూరు ప్రజలను వేధిస్తున్న త్రాగునీటి సమస్య పరిష్కరిం చాలన్న ఆలోచన గత పాలకులు చేయకపోగ వైసిపిపై పనికిమాలిక విమర్శలు చేయ డాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే సందర్భంగా రోడ్లను తవ్వితే వాటిపై కూడ విమర్శలు ప్రతిపక్ష నాయకుల అజ్ఞా ణానికి నిదర్శనం అన్నారు. రోడ్లను తవ్వినప్పుడు మరమ్మత్తులు చేయాలంటే కొంతసమయం కావాలన్నా ఇంజనీర్ల సూచనతో రోడ్డు మరమ్మత్తు పనులకు ఆలస్యం జరిగిందన్నారు. 2019ఎన్నికలలో ప్రొద్దుటూరు ప్రజలకు ప్రతిరోజు తాగునీరు అందిస్తానని ఇచ్చిన హామీని నేటితో నెరవేర్చుకున్నందుకు తనకు సంతృప్తిని కల్గిస్తోందన్నారు. ఇప్పటి నుండి స్థానిక పాతమార్కెట్ పరిధి లో తప్ప మొత్తం 13ట్యాంకుల ద్వారా పట్టణంలో అన్ని ప్రాంతాలలో త్రాగునీరు అందిం చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. శ్రీశైలం డ్యాంలో నీరు ఎండితే తప్ప ప్రొద్దుటూరు ప్రజల గొంతు ఎండదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసిపి పట్టణ అధ్యక్షులు కామి శెట్టిబాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, కమాల్‌బాష, వైసిపి నాయకులు డీలర్ అంజి, మల్లికార్జున యాదవ్, ఎద్దుల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌కట్టలేరు.. బాధితులకైనా న్యాయం చేయండి

– మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి



జమ్మలమడుగు, డిసెంబరు 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు నెలల్లో స్టీల్ ప్లాంట్ ఎలాగూ కట్టలేరు. కనీసం ముంపు బాధితులకైనా పరిహారం చెల్లించి న్యాయం చేయాలని టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి సీఎంగా జిల్లాకు వస్తే గండికోట ప్రాజెక్టు, బ్రహ్మణి ఉక్కు పరిశ్రమపై హెలీకాప్టర్‌లో పర్యటిస్తూ పరిశీలించేవారన్నారు. తరువాత వాటిపైన మాట్లాడే వారన్నారు. ప్రస్తుతం తాము ప్రతిపక్షంలో ఉన్నామని ప్రజలను జాగృతం చేసి ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తెలియజేస్తా మన్నారు. కనీసం ఈ మూడు నెలల్లో గండికోట, రాజోలి ప్రాజెక్టు, ఇతర ముంపు బాధితులకు పరిహారం అందేలా ధర్నాలు, రాస్తారోకోలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీను, బూసిరెడ్డి, పిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్ధాలతో కుటుంబాలు చిన్నాభిన్నం



ప్రొద్దుటూరు డిసెంబర్ 29, ప్రభాతవార్త

మత్తు పధార్థాల వ్యసనం వల్లే కుటుంబాలు చిన్నాభిన్నం కావడంతో పాటు యువత తప్పుదారి పడుతున్న పరిస్థితులలో ఐడియల్ యూత్ మూమెంట్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజి సమావేశ భవణంలో డిసెంబర్ 29 నుండి జనవరి 7వ తేది వరకు జరిగే మత్తు పధార్థాల వ్యతిరేక ఉద్యమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల విధ్యార్థులతో అవగాహణ సదస్సును ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు లోనై తప్పుదు మార్గంలో పయనిస్తుందని తెలిపారు. దీనికి కారణం కేవలం మత్తు పధార్థాల వ్యసనాలకులోను కావడమేనని తెలిపారు. నేటి యువత మత్తు పధార్థాల వ్యసనాల నుండి బయటపడి లక్ష్యం వైపు రాణించాలని తెలిపారు. మత్తు పధార్ధాలు సేవించడం వల్ల అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్ధాలు అనేవి నేటి సమాజంలో ఒక భాగమై ఉన్నాయని వాటికి దూరంగా ఉండటటే మంచి పరిణామం అన్నారు. మత్తు పధార్థాలు సేవించడం వల్ల కలిగే నష్టాలపై విధ్యార్థులకు అవగాహణ కల్పించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యం వైపు పయనిస్తే జీవితంలో రాణిస్తారని, నేటి యువత తలుచుకుంటే సమాజంలో మార్పు తధ్యం అని వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, కళాశాల డీన్ రమణయ్య, జమాతే ఇస్లామీ హింద్ జిల్లా కార్యదర్శి ఎన్ఎస్ మొహీద్దీన్ పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఐడియల్ యూత్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు అబ్దుల్‌మోహిత్, సెక్రటరీ షఫీవుల్లా, సభ్యులు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలడిగితే నిర్బంధాలా

ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ్‌కుమార్

బద్వేలు డిసెంబర్ 29 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించమని అడిగితే పోలీసుల చేత నోటీసులు జారీ చేయించడం, ఉద్యమాలపై నిర్బంధాలు విధించడం తగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ విమర్శించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ విజయవాడలో తలపెట్టిన ధర్నాకు వెళ్లకూడదంటూ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్‌కు శుక్రవారం సాయంత్రం బద్వేల్ అర్బన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి యుటిఎఫ్ పలు మార్లు ప్రాతినిధ్యాలు చేసినా స్పందించలేదన్నారు. మునిసిపల్ ఉపాధ్యాయు లను విద్యాశాఖ పరిధిలోకి తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. యుటిఎఫ్ చేసిన ప్రాతినిధ్యాల మేరకు కొన్ని సమస్యలు పరిష్కార మైనప్ప టికీ మిగతా సమస్యలు సమస్యలుగానే మిగిలి ఉన్నాయన్నారు. ఉద్యమా లను అణచాలనుకోవడం అవివేకమన్నారు. మున్సిపల్ ఉపాధ్యా యుల సమస్యల పై నిన్నటి దినం అధికారులు జరిపిన చర్చల మేరకు ధర్నా కార్యక్రమాన్ని జనవరి 9 వ తేదీకి వాయిదా వేసినప్పటికి పోలీసులు నోటీసు లు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు ఉగ్రవాదు లేమీ కాదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చీటికిమాటికి పోలీసుల చేత నోటీసులు జారీ చేయడాన్ని మానుకొని సమస్యల పరిష్కారానికి చొరవ చూపా లన్నారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఆపే ప్రశ్నలేదని ఆయన హెచ్చరించారు.

## నవరత్నాలతో జగన్ 'నవ మోసాలు'

టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు ధ్వజం



రాజంపేట అర్బన్, డిసెంబరు 29 ప్రభాతవార్త

ప్రజలకు 9 పథకాలు అమలు చేసేందుకు నవరత్నాలుగా విధాన నిర్ణయం తీసుకుని 'నవ మోసాలకు' ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్పడ్డారని తెలుగు దేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ధ్వజమెత్తారు. హామీల అమలులో 85 శాతం అమలు చేయలేకపోయిన ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి ఎన్నికల హామీలపై ప్రజలకు మోసం చేశారంటూ తెలుగుదేశంపార్టీ ముద్రించిన 'నవ రత్నాలు కాదు-నవ మోసాలు' పేరుతో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అపద్దాన్ని పదే పదే నిజం చేసేలా జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హామీల అమలులో ప్రజలను మోసం చేయడం వల్లే ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో దానిని కప్పిపుచ్చేందుకు ఎమ్మెల్యేలపై నెపం మోపి వారికి టిక్కెట్లు ఇవ్వనంటూ చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఇతర నియోజక వర్గాలకు కూడా మార్చుతామంటూ కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చి మోసం చేస్తున్నా రని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని ప్రజలు బంగాళా ఖాతంలో కలపడం ఖాయమని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ పార్లమెంట్ నియోజక వర్గ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్రమణ్యంనాయుడు, గ్రామీణ అధ్యక్షులు సుబ్బనరసయ్యానాయుడు, శనవారిపల్లె సర ్పంచ్ కోటయ్య నాయుడు, మండలపార్టీ ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, నందలూరు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సంధ్య, కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన భారతదేశంపై సమావేశం

దువ్వూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని బుక్కాయపల్లె, అన్నపుసాత్రపుపల్లె గ్రామాల్లో మన సంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశం అనే కార్య క్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో జరి గింది. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎల్లారెడ్డి, మైదుకూరు బీజేపీ కన్వీనర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెల్లేందుకే ఈ కార్య క్రమం చేపట్టామన్నారు. కేంద్రం రైతులకు పంటల బీమా, నానో ఎరువులు, డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారి, ఆధునిక వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. డ్రోన్ ద్వారా ఎలా పురుగుమందులను పొలంలో చల్లాలో వివ రించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఇన్‌ఛార్జి రాజమోహన్‌రెడ్డి, రామకృష్ణ, అజయ్, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముర్రేవాండ్లపల్లెలో కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటన



కలికిరి, డిసెంబరు 29, ప్రభాతవార్త:

మండలంలని ముర్రేవాండ్లపల్లెలో శుక్రవారం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బాబూ ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెదేపా అమలు చేయనున్న ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల వారికి, మహిళలకు, రైతులకు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కిశోర్‌కుమార్‌రెడ్డి అభ్యర్థించారు. కలికిరి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత నల్లారి కుటుంబానికే దక్కుతుందన్నారు. వైసీపీ నాయకులు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా మరోసారి మాయమాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కృషి చేస్తారని వైసీపీ మాటలు నమ్మద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, జనార్ధన్‌గౌడ్, మునోళ్లపల్లె సర్పంచ్ శశికళ, నాయకులు ఆంజనేయులు, తెదేపా యువనాయకుడు దేవేంద్ర, గంగాధర్, జె.ప్రభాకర్, గంగిరెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, వి.శ్రీనివాసులు, ఓ.శ్రీనివాసులు, వి.లింగయ్య, టీడీపీ సీనియర్ నాయకులు రవికుమార్, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, సంద్రవారిపల్లె సర్పంచ్ జావీదా, నాయకులు ఎం.ఆనంద్‌రెడ్డి, కొట్టాల చెల్లయ్య, వెంకట నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎం.ఆనంద్‌రెడ్డి, ఎర్రంరెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ నాయకులకు ఘన సన్మానం



కలికిరి, డిసెంబరు 29, ప్రభాతవార్త:

కలికిరి మండలం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్‌ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.చాన్‌బాషాను, వైస్‌ప్రెసిడెంట్ ఎస్.జావీద్‌లను గుంతకల్లులో జరిగిన మెకానిక్‌ల సమావేశంలో నాయకులు దుశ్శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర టూవీలర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు సుభాని మాట్లాడుతూ రాష్ట్రంలో టూవీలర్ మెకానిక్‌ల సమస్యలపై నాయకులు పోరాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి సూచించారు.

## ప్రజలందరూ కొత్త సంవత్సరంలో సంతోషంగా ఉండండి : ఎస్ఐ

వీరబల్లి,డిసెంబర్29, ప్రభాత వార్త :



మండల ప్రజలందరూ రాబోయో కొత్త సంవత్సర వేడుకలలో సంతోషంగా ఉండాలని మండల ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అంతేగాకుండా రాబోవు సంవత్సరంలో ప్రజలు ఎవరూ కూడా కోడి పందాల జోలికి వెళ్లకుండా ఇంటి వద్దనే పండుగ జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అటువైపు మొగ్గు చూపకుండా పండుగ వాతావరణాన్ని సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజల దృష్టికి ఎక్కడైనా కోడి పందాలు ఆడుతున్నట్లు కానీ ఎవరైనా కోడి పందాలు జరుపుతున్నట్లు గానీ మరియు జూదం ఆడుతున్నట్లు గానీ తెలిస్తే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్లపల్లిలో వికసిత్ భారత్ పథకాల పంపిణీ



తంబళ్లపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:3

తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పరసతోపు సచివాలయాలలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో పలు కేంద్ర అభివృద్ధి పథకాల పంపిణీ జరిగింది. శుక్రవారం సర్పంచులు మౌలాలి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రారంభమైన కార్యక్రమాలలో స్థానిక రైతులకు ఆయుస్మాన్ భవ, కిసాన్ కార్డులు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల క్యాలెండర్లు, ఉజ్వల పథకంలో గ్యాస్ పరికరాలు సర్పంచులతో పాటు అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సరోజమ్మ, రవినాయక్, స్పెషలాఫీసర్ లక్ష్మీపతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు లక్ష్మీపతి, బీజేపీ నాయకులు శంకర్‌రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, మనోహర్‌గౌడ్, ఎంఈవో త్యాగరాజు, ఏఈలు అశోక్, హరినాథ్, ఏపీవో అంజనప్ప, హౌసింగ్ చక్రపాణిరెడ్డి, సీసీ భవానీ శంకర్, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను చైర్‌పర్సన్ అభినందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో 10వ జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మదనపల్లెకు చెందిన క్రీడాకారిణి సాయినాథ్, జంగాల నవీన్, టివి కళ్యాణ్‌రాములు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. మదనపల్లెకి వీరు క్రీడల్లో గుర్తింపు తేవడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి మదనపల్లెకు మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని కొనియాడారు.

## కాంగ్రెస్‌లో బిసిలకు సముచిత స్థానం

### జిల్లా బిసిసెల్ అధ్యక్షులు చల్లా నాని



మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీలో ఓబిసిలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని జిల్లా ఓబిసిసెల్ అధ్యక్షులు జాన్‌మార్గ్ (చల్లా నాని) లిపారు. శుక్రవారం పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో ఉన్న ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు రెడ్డిసాబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో జిల్లా బిసిసెల్ అధ్యక్షులుగా నియమించిన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మీడియా ఛైర్మెన్ తులసీరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జెండాగౌతం, ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు మూల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు అల్లాభకాస్, నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్‌కు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని విధాల అభివృద్ధి సాధ్యమన్నారు. త్వరలోనే జిల్లా అంతటా పర్యటించి బిసి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి సిద్దాంతాలను ప్రజలకు వివరించి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈసమావేశంలో నాయకులు రెడ్డిసాహెబ్, వెంకటరమణ, వై.సురేంద్రరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతను పరామర్శించిన నాయకులు



మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

దాడిలో తీవ్రంగా గాయపడ్డ తంబళ్ళపల్లె బిజెపి నాయకులు గోపాల్‌రెడ్డిని శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌లు పరామర్శించారు. దాడికి గల కారణాలను వారు అయనను అడిగి తెలుసుకొన్నారు. గోపాల్‌రెడ్డిపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, నాయకులు బండి ఆనంద్, నరేంద్రకుమార్‌రెడ్డి, రమేష్‌నాయుడు, జర్మనీరాజు, భగవాన్, బాలసుబ్రమణ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్‌సి ఎస్‌టి మానటరింగ్ సమావేశం

కురబలకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

అన్నమయ్యజిల్లా మదనపల్లె డివిజన్ కురబలకోట మండలంలోని గుట్టకింద కాలనీలోని పగడాలపల్లె శ్రీ కోదండరామస్వామి ఆలయం వద్ద ఎస్‌సి, ఎస్‌టి సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశం మద్యాహ్నం 3గంటలకు గ్రామస్తాయి ఎస్‌సి, ఎస్‌టి మానటరింగ్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, అనదికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొనాలని తెలిపారు.

## పేదల జీవితాల్లో వెలుగు నింపడం కోసం తెదేపా అధికారంలోకి రావాలి

### తెదేపా జాతీయనేత నల్లారి



పీలేరు, డిసెంబరు 29 ప్రభాతవార్తః

పేదలకు చేయూత నివ్వడం వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మళ్లీ తెదేపా అధికారంలోకి రావాలి చంద్రబాబునాయుడు సీఎం కావాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పాలాల వీధి, పెద్ద మసీదు వీధి, జెండామానువీధి, బలిజవీది తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించి పండుగ కానుకలతో పాటు వారికి అన్ని విధాలుగా ఆదుకుని సంపన్నులు చేయడమే తెదేపా లక్ష్యమన్నారు. తెదేపా హయాంలో పెట్టిన సంక్షేమ పథకాలు జగన్‌రెడ్డి రద్దుచేసి ప్రజలకు మోసం చేశారని, తెదేపా అధికారంలోకి రాగానే వాటిని పునరుద్దరణ చేసి మరిన్ని కొత్త పథకాలతో మీ ముందుకు తీసుకు రావాలన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు, మహిళాసంఘాలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## పట్టా భూమికి నోటీసులు ఇవ్వడం అన్యాయం



సిద్ధవటం డిసెంబర్ 29,ప్రభాతవార్త:

మండల పరిధిలోని మందపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 32,33 మరియు 34 నందు ఒక ఎకరా 70 సెంట్లు పట్టా భూమి ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా రెవున్యూ కార్యాలయం నుండి నోటీసులు ఇవ్వడంపై వృద్ధురాలి ఆవేదన శుక్రవారం సాయంత్రం మండల రెవెన్యూ కార్యాలయంలో శివుని పల్లె గ్రామానికి చెందిన దాసరి సుబ్బ లక్ష్మమ్మ విలేకరులతో మాట్లాడుతూ వారసత్వంగా సంక్రమించిన తన భూమికి రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఎస్ఆర్ సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రికార్డింగ్ ఆఫ్ హోల్డింగ్ ఈసీ ఆన్లైన్ రికార్డు అన్నీ ఉన్నా గాని వృద్దురాలిని అని కూడా చూడకుండా ఐదు నెలల నుండి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం ఏమిటిని ఆమె ప్రశ్నించారు అదేవిధంగా 29/6 వంక పోరంబోకు ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని వ్రాతపూర్వకంగా శుక్రవారం సాయంత్రం సిద్ధవటం తాహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ తహశీల్దార్ చంద్రశేఖర్ కు స్టేట్ మెంట్ మరియు నోటీసుకు తిరుగు సమాధానాన్ని అన్ని పత్రాలతో సమర్పించానని తెలిపారు ఇప్పటికైనా సిద్ధవటం మండల తాహశీల్దారు రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని వృద్దురాలు తెలపడం జరిగింది.

## కబ్జాకు గురైన భూమిని సర్వే చేయాలని బాస్ నాయకులు డిమాండు



పీలేరు, డిసెంబరు 29 ప్రభాతవార్తః

మండలంలోని ముడుపులవేముల పంచాయతీ విద్యానగర్ ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు దశాబ్దాల కాలం నుంచి పశువుల మంద వేసి సంక్రాంతి పండుగ జరుపుకునే సర్వే స్థలాన్ని సర్వే నెంబరు 404లో ఒక వ్యక్తి కబ్జా చేశారని ఈనెల 27వ తేదీ జరిగిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ మీటింగ్‌లో బాస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడటంతో దానికి స్పందించిన తహశీల్దారు కబ్జా గురైన భూమిని సర్వే చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయడంతో తహశీల్దారు ఆదేశాల మేరకు ముడుపులవేముల పంచాయతీ వీఆర్వో శాంతకుమార్‌రెడ్డి, సర్వేయర్ రామకష్ణలు బాస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు, విద్యానగర్ కాలనీవాసులు సమక్షంలో సర్వే నెంబరు 404లో కబ్జాకు గురైన భూమిని సర్వే చేయడంతో 29 సెంట్లు స్థలం కబ్జాకు గురైందని గుర్తించి సర్వేచేసి విద్యానగర్ ఎస్సీ కాలనీ ప్రజలకు హద్దులు చూపించారు. ఈకార్యక్రమంలో బాస్ నాయకులు హరినాధ, ముల్లంగి గురవయ్య, మల్లికార్జున, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగరాజస్వామి 4వ ఆరాధనోత్సవాలు జయప్రదం చేయండి



పీలేరు, డిసెంబరు 29 ప్రభాతవార్తః

2024 జనవరి 8న చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులో నిర్వహించనున్న త్యాగరాజ స్వామి 4వ ఆరాధన మహోత్సవాలను జయప్రదం చేయాలని శాక్సోఫక్షన్ విద్వాన్ సుండుపల్లె శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పీలేరులోని కోటపల్లె వెంకటేశ్వరస్వామి ఆలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరిలోని శ్రీప్రసన్న గౌరీదేవి సమేత శ్రీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో 8వ తేదీన ఉదయం స్వామివారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం శాక్సోఫోన్ కచ్చేరి, నాదస్వరం కచ్చేరి ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, కేశవ, నాగరాజ, గణేష్,యల్లయ్య, శ్రీరాములు, భవిత్, సుబ్రమణ్యం, కష్ణ, మనోజ్ పాల్గొన్నారు.

## కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన యువ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి



కలికిరి, డిసెంబరు 29, ప్రభాతవార్త:

తెదేపా ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం వాల్మీకిపురం మండలం ముర్రేవాండ్లపల్లెకు చెందిన యువనాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి తన అనుచరులతో కిశోర్‌కుమార్‌రెడ్డిని, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రశేఖర్‌రెడ్డి అతి త్వరలో తెదేపా తీర్థం పుచ్చుకోనున్నారు. చంద్రశేఖర్‌రెడ్డితో పాటు టీడీపీ యువ నాయకులు సందీప్, ఫయాజ్, శివమణి, నాగార్జున, చరణ్, తాహిర్, అజయ్, గురు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువ క్రీడాకారుల ప్రతిభ



రామసముద్రం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడుదాం, ఆంధ్రా ఆటల పోటీలు రామసముద్రం మండలం పెద్దకురపల్లె గ్రామ సచివాలయం పరిధిలో మట్లవారిపల్లె జడ్పిహైస్కూల్ క్రీడా మైదానంలో సర్పంచ్ దొరబాబు, కమిటీ ఛైర్మెన్ హరి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఉప సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల ద్వారా గ్రామీణ ఆణిముత్యాలను వెలికితీసి పదునుపట్ట వజ్రాలుగా తీర్చిదిద్దల్లాన్నది సిఎం జగన్ లక్ష్యమని ఆయన అన్నారు. 47రోజులు పాటు జరిగే ఈ క్రీడాపోటీల పండగలో గ్రామీణ యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభచాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొరబాబ, షబానా, సెక్రటరీ భానుమూర్తి, రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో మిల్లెట్స్ మేళా

కురబలకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



మిట్స్ ఇంజనీరింగ్ కలాశాల ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటు ఆఫ్ మేనేజ్‌మెంటు స్టడీస్‌వారు మిల్లెట్స్ మేళాను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల మిల్లెట్స్‌ను ప్రదర్శించి వాటి ఉపయోగాలపై వివరించారు. ఈ సందర్భగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ శతాబ్దాలుగా మిల్లెట్స్ మన ఆహారంలో అంతర్భాగంగా ఉన్నాయని అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు మిల్లెట్స్ తక్కువ నీరు, ఇన్‌పుట్ అవసరాలతో పర్యావరణానికి కూడా మంచివి అన్నారు. చిరుధాన్యాలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, సాములు, అరికెలు, ఊదలు, అవిసెలు,వీటినే తృణధాన్యాలు అంటారు. వీటిలోని పిండి పదార్థాల వల్ల దైనందిన అవసరాలకు సరిపడే శక్తిని ఇస్తాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఎంబిఏ విబాగాదిపతి డాక్టర్ గీతాదేవి, అధ్యాపకులు, విద్యార్థుఈలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి ఐదో మహా పాదయాత్ర



చిట్వేలి, డిసెంబరు 29 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం దేవరకొండ సమీపంలో గల దేవరకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి రాపూరు మండలం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సదరు మండల ప్రజలు శుక్రవారం చిట్వేలి గ్రామం నుంచి 5వ మహాపాదయాత్రగా గోవింద నామాలతో అశేష భక్తులు తరలివెళ్లారు. ప్రధాన వీధుల వెంట పెద్దఎత్తున ప్రజలు కాయా కర్పూరం కానుకలు సమర్పించారు. గురువారం స్వామివారికి కనుల విందుగా కళ్యాణాన్ని నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, భజనలు, పెద్దఎత్తున అన్నదానం చేపట్టినట్లు ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. కాగా స్వామివారి సన్నిధికి కాలినడకన వెళుతున్న భక్తులందరికి రాజుకుంట క్రాస్‌రోడ్డు శ్రీ ఆంజనేయస్వామి గుడిదగ్గర చెర్లోపల్లె గ్రామానికి చెందిన ఆర్‌టిసి డ్రైవర్ నరసయ్య అన్నదానం నిర్వహించారు.

## 2024లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా

### మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి



గాలివీడు, డిసెంబర్ 29(ప్రభాతవార్త):

2024లో జరుగు సార్వత్రిక ఎన్నికలలో రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని సీసీ పల్లి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కాయమని చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేక భావం కలదని ఎపుడు ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెఇలపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రస్తుత శాసనసభ్యుడు 3 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఒక అభివృద్ధి పనైనా పూర్తయినదా అని దుయ్యబట్టారు. ప్రతి సంవత్సరం శంకుస్థాపన చేయడం తప్పఏ పని కూడా పూర్తి చేయలేదని తెలిపారు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నూలివీడు, చీమలచెరువుపల్లె, గుంటిమడుగు తదితర గ్రామ పంచాయతీలకు ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తానని ఎన్నికలలో ప్రజలకు హామీ ఇచ్చి నాలుగు సంవత్సరం పూర్తయిందని అయితే ఆ ఎత్తిపోతల పథకం అటకెక్కిందని విమర్శించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రదర్.. కష్టపడు.. భవిష్యత్తు నీదే

### - జేసీఆర్‌కు చంద్రబాబు భరోసా



తంబళ్లపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు శుక్రవారం కుప్పం పర్యటనలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గ తెదేపా నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి, ఆయన సతీమణి కల్పనారెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ దగ్గరికి పిలిచి బ్రదర్ తంబళ్లపల్లెలో తెదేపా ఘన విజయానికి కష్టపడు నీ భవిష్యత్తుకు నేను గ్యారెంటీ అని హర్షధ్వానాల మధ్య హామీ ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి చంద్రబాబును దుశ్శాలువాతో నిలువెత్తు పూలమాలతో సత్కరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రతి గడపలో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాబోయే మన ప్రభుత్వం చేపట్టే మహాశక్తి, అన్నదాత, నిరుద్యోగ బృతి కార్యక్రమాలను విస్తృతంగా ముందుకు వెళ్లాలని తంబళ్లపల్లెలో తెదేపా జెండా ఎగురవేయడానికి కృషి చేయాలని మీకు నాతోపాటు తెదేపా అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిఎపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు చంద్రబాబు, లోకేష్, జయచంద్రారెడ్డి నాయకత్వాలు వర్దిల్లాలి నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. జయచంద్రారెడ్డి వెంట ఆయన సతీమణి కల్పనారెడ్డి, పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్‌రెడ్డి, మార్కిరి ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, చిటికి శివారెడ్డి, పట్టెం హారీష్, చెన్నక అరుణ్‌కుమార్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కొండ్రెడ్డి శివకుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కొండ్రెడ్డి అశోక్, పాల్గొన్నారు.

## సామాజిక సాధికారిక బస్ యాత్ర విజయవంతంపై హర్షం

రాయచోటి, డిసెంబరు 29, ప్రభాతవార్త:

రాయచోటిలో గురువారం జరిగిన సామాజిక సాధికారిక బస్సు యాత్ర విజయవంతంపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. తనపై అత్యంత ప్రేమాభిమానం ఉందనేది సామాజిక యాత్ర ద్వారా మరోసారి నిరూపించిన నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ప్రజలు, మహిళలు, వేలాదిగా తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.

## అన్నమాచార్య అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం

రాజంపేట అర్బన్, డిసెంబరు 29 ప్రభాతవార్త



స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌సి విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న వాకా సత్యేంధ్రకుమార్‌కు చెన్నై భారత్ నిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిశోధన వల్ల నెట్‌వర్క్ సెక్యూరిటిలో ఉపయోగం ఉంటుందన్నారు. సత్యేంధ్రకుమార్‌కు డాక్టరేట్ రావడం పట్ల అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి, ఛైర్మన్ డాక్టర్ రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ హెచ్ఒడి డాక్టర్ ఎం.సుబ్బారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావులు అభినందించారు.

## అంగన్వాడీల సమస్యలపై ఆర్డీవోకు వినతి



పోరుమామిళ్ల, డిసెంబరు 29 ప్రభాతవార్త :

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు అంగన్వాడీలు చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిలా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు అంగన్వాడీల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. అంగన్వాడీల సమస్యలు నానాటికి తమ సమస్యలు తీవ్రమవుతున్నాయే తప్ప తగ్గడం లేదని వాపోయారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి కనీస వేతనం 26వేల పెంపు, రిటైర్డ్ బెనిఫిట్ 5లక్షలు, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించి తమ న్యాయమై సమస్యలను పర్ష్కరించాలని కోరారు. అంగన్వాడీల దీక్షకు జనసేన నాయకులు మద్దతుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు ఓబుళాపురం విజయమ్మ, ప్రాజెక్టు కార్యదర్శులు వినోద, మేరి, పోరుమామిళ్ల మండల కార్యదర్శి దస్తగిరమ్మ, సెక్టార్ లీడర్లు రేణుక, జ్యోతి, లక్ష్మీదేవి, శ్రీదేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం



బద్వేలు, డిసెంబరు 29 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్ తాను ఇచ్చిన నవరత్నాల పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి రోశన్న అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఇచ్చిన 730 హామీలలో కేవం 109 మాత్రమే అమలుచేశారని, అంటే 15 శాతం కూడా అమలు చేయలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేయడం బాధాకర మని, పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారని, రాజధానిని సైతం విధ్వం సం చేశారన్నారు. దాదాపు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీపై మాట తప్పారని, ఈ ప్రభుత్వం ఒక్క అవకాశం పేరుతో ప్రజలను, రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నా రు. విద్యుత్ చార్జీలు 9 సార్లు పెంచిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్య నిషేదం, ఇసుక అక్రమ తరలింపు నివారణ లాంటి అనేక హామీలపై మాట తప్పిందని ఇలా చాలా హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, మహమ్మద్ బాష(బిగ్‌బాస్), ఉప్పలపాటి వెంకటసుబ్బ య్య, లకిడి విజయ్‌బాస్కర్, నరసింహనాయుడు, జహంగీర్‌బాష, నాగభూష ణం, గనమంతు రాజేష్, అగ్రహారం సురేష్, సత్యనారాయణ రాజు, పెనుమా దుల వెంకటేశ్వర్లు, లక్ష్మీనరసయ్య, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, మనోజ్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహిమాన్వితులు శ్రీ లక్ష్మణార్య స్వామీజీ

– 31 నుంచి ఆరాధనోత్సవాలు..

రామాపురం, డిసెంబరు 29, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీశ్రీ కేవలానంద లక్ష్మణా ర్య స్వామీజీ వారి 64వ ఆరాధన ఉత్సవాలు ఆదివా రం నుంచి జరగనున్నాయి. శ్రీ కేశవలానంద లక్ష్మణా ర్య స్వామీజీ వారి ఆరాధనోత్సవాలు ప్రతి ఏడాది 63 సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ ఏడాది 64వ ఆరాధనోత్సవాలు జరు గుతున్నాయి. ఈ ఆరాధనోత్సవాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. గురుపూజ, భజనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, సాధు జెండా ప్రదర్శన, స్వామీజీ వారి స్వగ్రామం నుంచి ఊరేగింపు కార్యక్రమాలు, తిరుపతి, తిరుమల దేవస్థానం వారు ఏర్పాటు చేసే కార్యక్రమాలు అన్నవితరణ కార్యక్రమాలు 2 రోజుల పాటు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది డిసెంబరు 31న సాదు జెండాతో ఆరాధన ఉత్సవాలు మొదలవుతాయి. జనవరి 2వ తేదీ తెల్లవారుజాము వరకు నిర్వహిస్తారు. వైఎస్ఆర్ జిల్లాలోని శ్రీఅవదూత కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు తరువాత శ్రీలక్ష్మణార్యస్వామీజీ వారి ఆరాధనోత్స వాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు.

## రాజోలి, జొలదరాశి ప్రాజెక్టులు చేపట్టాలి

దువ్వూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:



కడప జిల్లాలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప నియోజకవర్గ రైతుల కు సాగునీరు అందాలంటే శంకుస్థాపనలకే పరిమిత మైన రాజోలి, జొలదరాశి సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని రైతు సమితి జిల్లా అధ్యక్షుడు రమణ అన్నారు. శుక్రవారం రైతు ప్రజా సమితితి, ప్రజా సంఘాలు కలిసి దువ్వూరు తహసీల్దారు రమాకుమారికి వినతిపత్రం అందజేశారు. ఇందులో కేసీ కాలువ, తెలుగు గంగ కాలువలకు భవిష్యత్తులో నీరు అందాలంటే ఈ 2 ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. రాబోయే కాలంలో కేసీ కాలువకు ఆయకట్టు భూములకు శ్రీశైలం నుంచి నీరు రావాలంటే కష్టమవుతుందని శ్రీశైలం నీటిని తెలంగాణ ఎక్కువగా వాడుకుంటోందని నేరుగా నీరు రావాలంటే ఈ 2 ప్రాజెక్టులు పూర్తి కావాలన్నారు. 2 ప్రాజెక్టులకు శంకుస్తాపన చేసిన రాష్ట్రం పూర్తి చేసి ఆయకట్టు రైతులకు అందించడంలో విఫలమైందన్నారు. ప్రాజెక్టులు నిర్మిం చేందుకు నిధులు కేటాయించాలన్నారు. వర్షాలు లేక ఈ ఏడాది పంటలు దెబ్బ తిన్నాయన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆన్‌లైన్, పాసుపుస్తకా లు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి సభ్యులు రామాంజనేయులురెడ్డి, సీతారాముడు, నాగిరెడ్డి, నాగరాజు, అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పొలతల హుండీ లెక్కింపు



పెండ్లిమర్రి, డిసెంబరు 29, ప్రభాతవార్త:

పొలతల మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.18.82లక్షలు, బంగారు 10 గ్రా ములు, వెండి కేజీ వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమం లో ఛైర్మన్ నాగమల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, భక్తులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలిక తిరుపతిలో గుర్తింపు

– టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

– కడప దిశా పోలీసు స్టేషన్ డీఎస్పీ రమాకాంత్

కడప క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:



కడప నగరం చిన్న చౌకు పరిధిలోని విద్యుత్తు నగర్‌కు చెందిన ఓ మైనర్ బాలిక అదృశ్య మైంది. ఆ బాలికను తిరుపతిలో గుర్తించి సురక్షితంగా కడపకు తీసుకొచ్చినట్లు కడ దిశ పీఎస్ డీఎస్పీ రమాకాంత్ తెలిపారు. తన కార్యాలయంలో వన్‌టౌన్ ఎస్సై మధుసూదన్‌రెడ్డితో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. విద్యుత్తు నగర్‌కు చెందిన మైనర్ బాలిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. తండ్రి గత నెల 24న కాలేజీ వద్ద బాలికను వదిలి వెళ్లిపోయాడు. ఆ బాలిక తిరిగి ఇంటికి రాకపోవడం తో బంధువుల ఇళ్లలో ఆరా తీశారు. బాలిక ఆచూకీ కనిపించకపోవడంతో గత నెల 27న కడప వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయడంతో బాలికను గాలించడంతో తిరుపతిలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ మేరకు బాలికను తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ రమాకాంత్ సూచించారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌రెడ్డిదే

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, డిసెంబరు 29 ప్రభాతవార్త:

పార్టీలకు అతీతంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నా రు. మరో అవకాశం ఇస్తే మరింత అభివద్ది చేస్తామన్నారు. శుక్రవారం పట్టణం లోని కోటపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అభివద్ది సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. అర్హత గలప్రతి గడపలోను సంక్షేమ పథకాలు అందాయన్నారు. స్థానికంగా వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడకక్కడే పరిష్కరించారు. 2024 ఎన్నికల్లో జగనన్న మనసారా ఆశీర్వదించి రాష్ట్రానికి మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, ఎంపీపీ సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, యువనేత జీవి.రాకేష్‌రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్ మోహన్‌రెడ్డి, సర్పంచి జీనత్‌షఫీ, ఎంపీటీసీ నరసింహారెడ్డి, కష్ణారెడ్డి, ఎమ్మెస్ జావిద్, నరేష్‌రెడ్డి, ఈఓ ప్రసాద్‌రెడ్డి, రవి, వీఆర్వో యర్రయ్య, మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 29, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఎంజీ ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాలలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథ కాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దండపాణి శ్రీనివాస్‌కుమార్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్‌రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, టీఎన్టీయూసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, జనసేన మురళి, జీలాన్బ్‌ఆష, పొట్టిపాడు గంగాధర్, కెవి కృష్ణారెడ్డి, బిసి సెల్ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, 9వ వార్డ్ కరీముల్లా, 8వ వార్డ్ సురసుర శ్రీనివాసులు, పెన్నానగర్ మజీద్, సూరి, రామాజి, ఓబులేసు, 8వ వార్డ్ మధు, పుల్లయ్య, అమృతనగర్ ఆర్ఎంపీ ప్రసాద్, పర్లపాడు చంద్రతో పాటు టిడిపి నాయకులు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు

టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు

ప్రొద్దుటూరు డిసెంబర్ 29, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కొన్ని రోజులుగా సమ్మెబాట పట్టిన మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేపట్టిన మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల, స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన ధర్నా శిబిరంను ఆయన సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రలో అమలు కానీ హామీలను గుర్తించి పారిశుధ్య కార్మికులకు అంగన్వాడి కార్యకర్తలను రోడ్డున పడేలా చేశారని విమర్శించారు. కరోనా సమయంలో మున్సిపల్ కార్మికుల సేవలు మరువలేనివరి అన్నారు. పరిశుభ్రంగా ఉంచడానికి తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు తగిన వేతనాలు లేకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం వెట్టిచాకిరి చేస్తుందని, వేలాదిమంది అంగన్వాడి మహిళలు అరుస్తున్న ప్రభుత్వంలో కదలిక లేకపోవడం శోజనీయం అన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను ఉధృతం చేయాలని, అందుకు టిడిపి సంపూర్ణమద్దతు తెలిపిందన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని, జగన్ అవినీతి కార్యక్రమాలపై సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకునేలా చంద్రబాబు దృష్టికి తీసుకెల్తామన్నారు. ఈ సమ్మె కాలంలో వారికి అవసరమైన ఖర్చులకు ఒక్కొక్క శిబిరానికి ఒక లక్ష రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రెండు శిబిరాలలోని 600మందికి భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, టిడిపి పట్టన అధ్యక్షులు ఈవి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఖలీల్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడం కోసమే ఆడుదాం ఆంధ్రా



గాలివీడు, డిసెంబర్ 29(ప్రభాతవార్త):

గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడం కోసం ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మండల వైకాపా కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి అన్నా రు. శుక్రవారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీల వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్రా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, వైస్ ఎంపీపీ 2 గాలి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ చిన్నరెడ్డి, సచివాలయం కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, వెంకటాద్రి, వైకాపా యువ నాయకులు వెంకటశివారెడ్డి, దాసరి మధుసూధన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శివగంగిరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, క్రీడాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ తీసుకువచ్చిన నల్ల చట్టాలను తిప్ప కొడుదాం

నల్ల చట్టాలపై అవగాహన గ్రామ స్థాయిలో తీసుకెళదాం

సంఘీభావం తెలిపిన టిడిపి నేతలు రాంప్రసాధ్‌రెడ్డి, సుబ్రమణ్యం



రాయచోటి, డిసెంబర్29, ప్రభాత వార్త :

ప్రజల ఆస్తులకు భద్రతలేని ఏపీ భూహక్కు చట్టంతో జీఓ నెంబర్ 27ను రద్దు చేయాలని డిమండ్ చేస్తూ గత నెల రోజులు నుండి భారత న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తూ రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ చిత్రపటం వద్ద చేపడుతున్న నిరసన కు సంఘీభావంగా రాయచోటి టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సుగవాసి బాల సుబ్ర మణ్యం తమ మద్దతును తెలిపారు. అనంతరం వారు ప్రజాసంఘాలను, న్యా యవాదుల సంఘాలతో, వామపక్షాలతో కలసి రాయచోటి పట్టణంలో తహశీల్దారు కార్యాలయం నుండి బంగ్లా సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక నల్లచట్టాలను ప్రజా స్వామ్యవాదులందరురూ వ్యతిరేకించాలని గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా చైతన్యం తీసుకు రావాలని తెలిపారు. వెంటనే జీఓ నెంబర్ 27 ను రద్దు చయాలన్నారు. రద్దు చేసేంత వరకు తామ మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలతో ప్రజల్లో ఆనందం

సర్పంచ్ నేతి ఆంజనేయులు



వీరబల్లి, డిసెంబర్29, ప్రభాత వార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని సానిపాయ గ్రామ సర్పంచ్ నేతి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై సానిపాయ సచివాలయం దగ్గర ప్రజలకు అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అధిదిగా మండల ఎంపీడీఓ మల్లీశ్వరి హజర య్యారు. అమెతో పాటు అన్ని శాఖల అధికారులు హజరైయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి అవగా హన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఇంకా ఎవరైనా పలు సంక్షేమ పథకాలు అందని వారు వెంటనే అధికారుల ద్వారా ధరఖాస్తులు చేసుకొని లబ్ది పొందాలని అదేవిధంగా అర్హత గల ప్రతి మహిళకు ఇండియన్ గ్యాస్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని గ్యాస్ ఎజెన్సీ యజమాని సుబ్బారెడ్డి తెలిపారు. హజరైన ప్రజలను అరచించడానికి సానిపాయ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో సంతోషపరిచాయి. ఈ కార్యక్రమములో ఎంపీటీసీ రెడ్డెమ్మ, మండల స్థాయి అధికారులు వైద్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఈపీఓఆర్‌డి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డుకు మండల కన్వీనర్ భూమిపూజ



చిట్వేలి, డిసెంబరు 29 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని రాజుకుంట పంచాయతి చింతలచెలిక, రాజుకుంట గ్రామాల్లో 12 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లకు శుక్రవారం ఉద యం మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి భూమిపూజ చేశారు. రెండో విడతగా ప్రారంభమైన ఈ పనులు జనవరి చివరి నాటికి పూర్తవుతాయన్నారు. మొదటి, రెండు విడతల్లో ఇరు గ్రామాల్లోనూ అవసరమైన ప్రతిచోట సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. సిసి రోడ్ల నిర్మాణంపై గ్రామస్థులు సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు ఎం.కనకరాజు, లింగం లక్ష్మీకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కబడ్డీ పోటీలు



పెండ్లిమర్రి, డిసెంబరు 29, ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సర్పంచ్ నాగమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీ లు నిర్వహించారు. గెలుపొందిన వారికి నియోజకవర్గంలో కూడా కబడ్డీ పోటీలు ఉంటాయని తెలిపారు. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

జిల్లా కలెక్టర్ గిరీష పీయస్



రాయచోటి, డిసెంబర్29, ప్రభాత వార్త :

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ పేర్కొన్నారు. శుక్రవారం జగనన్న విద్యాదీవెన ద్వారా రాష్ట్రంలోని 5.09 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ.584 కోట్ల రూపాయల ను నేరుగా తల్లుల ఖాతాల్లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జులై 2023 నుండి సెప్టంబర్ 2023 త్రైమాసాల 4వ విడత రీయింబర్స్‌మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరంలో నిర్వహించిన బహిరంగ సభ నుండి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పియస్, సోషల్ వెల్ఫేర్ డిడి, జాకీర్ హుస్సేన్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సండప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి 4వ విడత విద్యాదీవెన కింద 29384 మంది విద్యార్థులకు సంబంధించి 27264 మంది తల్లుల ఖాతాల్లో రూ.20.62 కోట్లు నేరుగా జమ చేశారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి



పుల్లంపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త

మండలంలోని అన్ని పాఠశాలల్లో హిందీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని ఎంఇఓ చక్రధర్‌రాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆద ర్శ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కాంప్లెక్సు సమావేశంలో ఆయన పాల్గొని సమావేశాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సలహాలు ఇచ్చారు. సి, డి గ్రేడ్ విద్యార్థులపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉత్తీర్ణత సాధించడానికి సులభమైన ట్రిక్స్‌ను సి, డి గ్రేడ్ విద్యార్థు లకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టు ఆర్‌పిలు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, శ్రీనివాసులు, కాంప్లెక్సులోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవమోసాలుగా.. నవరత్నాలు



పులివెందుల, డిసెంబర్ 29, ప్రభాతవార్త :

నవమోసాలుగా.. నవరత్నాలు మారాయని నియోజకవర్గ తెదేపా పరిశీల కులు బుగ్గయ్యచౌదరి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో శుక్ర వారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో రానున్నది తెదేపా ప్రభుత్వమే అన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలన పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని తెలిపా రు. ఎన్నికల హామీల అమలులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఫల్యంపై నవత్నాలు, మేనిఫెస్టో, జగన్‌రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85శాతం ఫెయిలు అయ్యాయని ఆయన తెలిపారు. నవరత్నాలు.. నవమోసాలయ్యాయి అనే పేరుతో పులివెందుల తెలుగుదేశం పార్టీ ఒక పుస్తకాన్ని ముద్రించి విడుదల చేసిన పుస్తకాన్ని టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తూగుట్ల రాఘవరెడ్డి, యేసు, మైసూరారెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, బాలసోమిరెడ్డి, గద్దం అమర్, నాగిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, అశోక్, కంచిరెడ్డి, పాల్గొన్నారు.

## దంపుడు బియ్యం ఆరోగ్యానికి మంచిది

మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ఐశ్వర్య దంపుడు బియ్యం స్టోర్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతులమీదుగా ప్రారంభం గావించారు. ఈ సంధ ర్భంగా సంస్థ ఎండి శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజం పాలిష్ పట్టిన బియ్యా న్ని తింటూ అనారోగ్యపాలౌతున్నారని అన్నారు. ఇలాంటి దంపుడు బియ్యాన్ని ప్రజలు తినడం ప్రారంభిస్తే బీపీ, షుగర్, హార్ట్‌కు సంబంధించి ఎలాంటి వ్యా ధులు దరిచేరవన్నారు. ఈ అవకాశాన్ని అధ్యయనం చేసుకొని దంపుడు బియ్యా న్ని ఆహారంగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ స్టోర్‌ను ప్రొద్దుటూరు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన మండ్ల మల్లికార్జునను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు వీఎస్ ముక్తియార్, బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, సీఎం సురేష్‌నాయుడు, నంద్యాల కొండారెడ్డి, బండి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాజంపేటలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించిన మేడా



రాజంపేట అర్బన్, డిసెంబరు 29 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో కలిపి వాలీబాల్, క్రికెట్ పోటీలను ప్రారంభించి కొద్దిసేపు ఆడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ షామీర్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు నవీన్‌కుమార్, కూండ్ల వెంకటరమణారెడ్డి, చప్పిడి రఘురామిరెడ్డి, మురళి ఆచారి, చికెన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.